నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
శనివారం
23 । ఆగస్టు । 2025

## మట్టి వినాయకుని పూజించండి..పర్యావరణాన్ని కాపాడండి: ఎమ్మెల్యే బండారు



**మాడుగుల ఆగస్టు 23 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో భారత నిర్మాణ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.ఈ సందర్భంగా శుక్రవారం మొదటి వినాయక ప్రతిమను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి కి మాడుగుల పంచాయతీ రాజ్ అతిథి గృహం వద్ద భారత నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించడం వలన పర్యావరణానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు.ప్రజలందరూ మట్టి గణపతి నీ పూజించడం వలన గాలి నీరు వాయు కాలుష్యం జరగకుండా పర్యావరణాన్ని కాపాడిన వారు అవుతారని చెప్పారు.కాబట్టి ప్రజలందరూ మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలు గా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమం లో పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు , టీడీపీ మండల అధ్యక్షులు నందారపు సన్యాసి నాయుడు , మండల కార్యదర్శి పుప్పాల రమేష్ , భారత్ నిర్మాణ సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయహెూ రథసారథి (ఏలేటి వాసు) డ్రైవర్ల, క్లీనర్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవం





**దెందులూరు ఆగస్టు 22 నవభూమి :** డ్రైవర్లు , క్లీనర్లు వారి కుటుంబ సభ్యులు అందరూ బాగుండాలని ఉద్దేశంతో ఏలేటి వాసు జయహెూ రథసారథి అనే డ్రైవర్ క్లీనర్ అసోసియేషన్ సంస్థను స్థాపించి ఐదు సంవత్సరాలు అయిన సందర్భంగా వార్షికోత్సవం వేడుకలు ఏలూరు, దెందులూరు కాకినాడ రాజమండ్రి పలుచోట్ల అంగరంగ వైభవంగా వ్యవస్థాపక అధ్యక్షులు ఏలేటి వాసు, ఏలూరు జిల్లా డ్రైవర్ అసోసియేషన్ ముఖ్య నాయకులు ప్రజా సేవకుడు దెందులూరు గ్రామానికి చెందిన సీనియర్ డ్రైవర్ ధరణికోట పోతురాజు డిపిఆర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.జయహెూ రథసారథి వాసు ఏలేటి డ్రైవర్ల యూనియన్ స్థాపించి ఐదు సంవత్సరాలు అవుతున్నా ఈ సందర్భంగా దెందులూరు ప్రజా సేవకుడు ఆల్ ఇండియా నేషనల్ సీనియర్ డ్రైవర్ డి పి ఆర్ , జయహెూ రథసారథి వాసు ఏలేటి ఏపీ ఆంధ్ర డ్రైవర్ల అధ్యక్షుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి డ్రైవర్లకు జయహెూ రథసారథి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు డ్రైవర్లు అందరూ క్షేమంగా ఉండాలని వారి కుటుంబ సభ్యులు తో సంతోషంగా గడపాలని ధరణికోట పోతురాజు డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## మాడుగులలో ఘనంగా చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు



**మాడుగుల ఆగస్టు 23 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి , సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానుల ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం మాజీ సర్పంచ్ దంగేటి సూర్యా రావు మాట్లాడుతూ ఆయన నటన జీవితం గురించి వివరించారు.ఆయన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని చెప్పారు.అలాగే 150 కి పైగా సినిమాలు చేయడం ఆయన అభిమానులు గా ఎంతో అనందం గా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస రావు , ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు గ్రామ పెద్దలు చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాల్గో శ్రావణ శుక్రవారం పూజలు



**మాడుగుల ఆగస్టు 23 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఉన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారికి శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు.అలాగే మహిళలు భక్తి శ్రద్ధలతో ఇంటింటా శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ దుర్గాదేవీ అమ్మవారిని అనేక మంది మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అలాగే శ్రీ వేణు గోపాలస్వామి వారి ఆలయం శ్రీ లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గారపాటి సీతారామాంజనేయ చౌదరి నియామకం



**దెందులూరు, ఆగస్టు 22 నవభూమి :** రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మా ధవ్ శుక్రవారం ప్రకటించిన నూతన రాష్ట్ర కమిటీలో గారపాటి సీతారామాంజనేయ చౌదరిని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గారపాటి చౌదరి ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ ఈ ఉన్నత పదవిని కేటాయించింది. ఏలూరులోని అంబికా ఫ్లవర్స్ లో రాష్ట్ర అధ్యక్షుని పర్యటన సన్నాహక సమావేశం జరుగుతున్న సమయంలోనే విజయవాడలో రాష్ట్ర కమిటీ ప్రకటన వెలువడింది. ఈ విషయం తెలిసిన వెంటనే బీజేపీ నాయకులు, కార్యకర్తలు గారపాటి చౌదరికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఆయన మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కొయ్యలగూడెంకి చెందిన శ్రీమతి బొల్లిన నిర్మల కిషోర్ కూడా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.

### నందమూరి హరికృష్ణ సతీమణిని

# అవమానిస్తే చర్యలుండవా?

**అనంతపురం, ఆగస్టు 22 నవభూమి బ్యూరో:** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు బరితెగించి మహిళల పట్ల కూడా అనుచితంగా మాట్లాడటం, వ్యవహరించడం చూస్తున్నాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పైన దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి హరికృష్ణ భార్య. స్వర్గీయ ఎన్టీఆర్ కోడలు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరికి స్వయాన వదిన. అంటే నందమూరి కుటుంబానికి చెందిన మహిళపైనే, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు నోరు పారేసుకుంటే, పైపై మందలింపుల డ్రామాతో సరిపెట్టడానికి చంద్రబాబు ఎందుకు తంటాలు పడుతున్నారు. మీ సతీమణి భువనేశ్వరిపై ఎవరో వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద ఎత్తున యాగీ చేసిన చంద్రబాబుకు, తన సోదరి వరస అయ్యే హరికృష్ణ సతీమణి పై సాక్షాత్తు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్న చందాన చంద్రబాబు తీరు ఉంది. నాలుగైదేళ్ల కిందట సోషల్ మీడియాలో మహిళల పట్ల పోస్ట్‌లు పెట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా వందల



సంఖ్యలో సోషల్ మీడియా యాక్టివీస్ట్‌లను వెదికి వెదికి పట్టుకుని, జైళ్ళ పాలు చేశారు. మరి మీ పార్టీలోనే ఎమ్మెల్యేలుగా ఉన్న వారు, మీ కుటుంబంలోని ఒక మహిళ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎందుకు కఠినంగా స్పందించడం లేదో చంద్రబాబే చెప్పాలి. సీఎం అండతోనే టీడీపీ ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నారు” అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాటి నటుడిగా పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం చంద్రబాబుకు, నారా లోకేష్‌కు కోట్ల రూపాయలు ఇచ్చాం... ఇప్పుడు సంపాదించుకోవడం మా హక్కు అని టీడీపీ ఎమ్మెల్యేలు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చుమీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనార్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబంధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులకు ప్రజలు సరైన సమయంలో బుద్ధిచెబుతారని అన్నారు.

### పెన్షన్ తొలగింపుపై

# లబ్ధిదారులెవరూ ఆందోళన చెందవద్దు

- అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాం
- నియోజవర్గంలో అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేస్తా
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



**పుట్టపర్తి ఆగస్టు 22 నవభూమి:** అర్హత కలిగిన ఏ లబ్ధిదారునికి పెన్షన్ ఆగిపోదని ప్రతి ఒక్క లబ్ధిదారునికి కూటమిప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారుల రీ వెరిఫికేషన్ లో కొంతమంది లబ్ధిదారుల పింఛన్ రద్దు అయినట్లు ఆందోళన చెందుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. సదరం మెడికల్ క్యాంపు రీ వెరిఫికేషన్ లో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 1210 పెన్షన్లు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. అయితే ఇందులో అర్హులైనా లబ్ధిదారులకు ఏ ఒక్కరికి అన్యాయం జరగకుండా చూడాలని అందరికీ ప్రతినెల పెన్షన్ తప్పకుండా అందజేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో అర్హుల పెన్షన్లు రద్దు అయినట్లు ప్రజల నుంచి ఫిర్యాదు రాకూడదని అధికారులకు ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశించారు.వైసీపీ ప్రభుత్వ హయంలో ఎక్కువ మంది ఫేక్ మెడికల్ సర్టిఫికెట్లతో చాలా మంది ఎక్కువ పెన్షన్లు పొందుతున్నారని ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం పై ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వ అధికారులతో పెన్షన్ల పై ఈ రీ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అయితే ఈ వెరిఫికేషన్ లో అధికారుల కొన్ని లోపాల వల్ల అర్హులకు కొంత అన్యాయం జరిగివుండవచ్చునని విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం వెంటనే విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూచించినట్లు తెలిపారు. రద్దు అయిన పెన్షన్ల లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు ఇచ్చిన నోటీసులు కూడా వెనక్కు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో దివ్యాంగులు మరియు ఇతరుల పెన్షన్ సాంకేతిక కారణాల వల్ల అధికారులు తొలగించి ఉంటే తప్పకుండా ఆ పెన్షన్లు మంజూరు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం అధికారులకు సూచించినట్లు వెల్లడించారు. అర్హులైన వారి పెన్షన్ ను అధికారులు రీ వెరిఫికేషన్ లో తొలగించి ఉంటే అలాంటి గ్రామీణ ప్రాంతంలోని లబ్ధిదారులు వెంటనే స్థానిక ఎంపీడీవో వద్దకు వెళ్లి తిరిగి అప్లై చేసుకోవచ్చుననీ అని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే పుట్టపర్తి మున్సిపాలిటీకి చెందిన వారు అయితే పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో అర్హులై ఉండి పెన్షన్లు తొలగించి ఉంటే అలాంటి వారిని వెంటనే గుర్తించి సంబంధిత ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకుంటే వెంటనే వారికి పెన్షన్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. అధికారుల రీ వెరిఫికేషన్ లో పెన్షన్ల తొలగింపు విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,మంత్రి నారా లోకేష్ స్పందించి అర్హులకు అన్యాయం జరగకుండా వచ్చే నెలలో పెన్షన్ మంజూరు అయ్యేలా చూస్తామని సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్లు మంజూరు చేస్తామని ఈ విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బాధిత పెన్షన్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు.

# భాష్యం బోలో... గణేష్‌కు జై బోలో

- భాష్యం టాలెంట్ ఎక్సలెంట్
- ఓ బొజ్జ గణపయ్య నీ బంటు మేమయ్యా
- భాష్యం విత్తిన గణపతి.. జగపతి








**ఆదోని ఆగస్టు 22 (నవభూమి ప్రతినిధి):** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం..ఆదోని1 భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ సురేంద్రబాబు ఇచ్చిన పిలుపు మేరకు ఆదోని భాష్యం 1 పాఠశాలలో విద్యార్థులు మట్టితో, పూలతో, కూరగాయలతో, ఆకులతో వినాయక ప్రతిమలను తయారు చేయడంలో వారు చూపిన ప్రతిభ ఎక్సలెంట్ గా ఉందంటూ పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం...పర్యావరణ సహిత వస్తువులతో పూజ చేసి ఏకదంతుని అనుగ్రహం పొందుదామని అన్నారు.ప్లాస్టర్



ఆఫ్ ప్యారిస్ మరియు పర్యావరణ కలుషిత వ్యర్థ పదార్థాలతో పూజ వ్యర్థమని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని మట్టి ప్రతిమలను మరియు కూరగాయలతో చిన్ని చిన్ని విఘ్నేశ్వరులను, విత్తనాలతో విత్తన గణపతిని విద్యార్థులు రూపొందించడం అభినందనీయమని భాష్యం ప్రిన్సిపాల్ సురేంద్రబాబు విద్యార్థుల భుజం తట్టారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ భార్గవ్ పవన్, హెచ్.ఎం శిరీష, ఉపాధ్యాయ బృందం కొనియాడ అభినందించడం జరిగింది. జై బోలో గణేష్ మహారాజ్ కీ జై అంటూ విద్యార్థులు భక్తితో కదం తొక్కారు.



## అనర్హులను గుర్తించే నిజమైన వికలాంగులకు న్యాయం చేయండి: మండల అధ్యక్షులు విద్యాసాగర్



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఎవికలాంగుల పెన్షన్ తీసుకునే వారిలో అనర్హులు ఉన్నారంటూ అనర్హులను గుర్తించే క్రమంలో నిజమైన వికలాంగులను కూడా తొలగించే కార్యక్రమం తీసుకున్న ప్రభుత్వ తీరు పై వికలాంగుల మండల శాఖ అధ్యక్షులు చెట్ల విద్యాసాగర్ ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గపు చర్య వల్ల వికలాంగులకు ఆత్మహత్యే చరణం అంటూ అనేక చోట్ల ప్రాణాలను కూడా తీసుకుంటున్నారు అని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన నోటీసు లను వెనక్కి తీసుకుని నిజమైన వికలాంగులకు అన్యాయం జరగకుండా చూడాలని,లేదంటే ప్రభుత్వం పై ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

## కళామతల్లి ముద్దుబిడ్డ మెగాస్టార్ చిరంజీవి

### అందరికీ ఆదర్శం చిరంజీవి జీవితం.. రాజా యాదవ్

### ఘనంగా చిన్నారుల మధ్య చిరు పుట్టినరోజు వేడుకలు



**అనంతపురం ఆగస్టు 22, నవభూమి:** సినిమా రంగంలోనే కాకుండా, నిజ జీవితంలో కూడా ఎంతో మందికి మెగాస్టార్ చిరంజీవి జీవితం ఆదర్శమని జర్నలిస్ట్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం హీరో చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకొని శ్రీ సాయి ట్యుటోరియల్ నందు చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. చిన్నారులచే కేక్ కట్ చేసి చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కళామతల్లి ముద్దుబిడ్డ మెగాస్టార్ చిరంజీవి అనీ, కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన వ్యక్తి అని అన్నారు. అలాగే కష్టపడి ఎవరికీ అందనంత ఎత్తులో నిలుచున్న వ్యక్తి చిరంజీవి అని అన్నారు. అలా కష్టపడి ఓ స్థాయికి వచ్చి నేడు దేశంలోనే తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకొని పద్మ భూషణ్, పద్మ వి భూషణ్ లాంటి అత్యున్నత అవార్డులు అందుకున్న ఏకైక వ్యక్తి అని అన్నారు. సినిమా రంగంలో కూడా ఎన్ టి ఆర్, ఎ ఎన్ ఆర్, కృష్ణా, శోభన్ బాబు లాంటి మహా మహులతో నటించి, వారితోనే శభాష్ అనిపించుకుని ఎన్నో నంది అవార్డులు, ఫిల్మ్ ఫేర్ అవార్డులు లాంటివి సాధించి తన జీవితాన్ని సార్ధకం చేసుకున్న అరుదైన మహా నటుడు చిరంజీవి అని అన్నారు. చిరంజీవి 70 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా నిండు నూరేళ్లు ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలచే కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## ఘనంగా సైదు గంగరాజు 102వ జయంతి

**దెందులూరు ఆగస్టు 22 నవభూమి :** కొల్లేరు మహా నాయకుడు శ్రీ సైదు గంగరాజు 102వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డీ సంక్షేమాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్ డా.ఘంటసాల వెంకటలక్ష్మి అధ్యక్షతన కొల్లేరు ప్రాంతంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అధిక మార్కులతో ఉత్తీర్ణులైన విధ్యార్థినీ విధ్యార్థులకు సైదు గంగరాజు కుమారుల ప్రోత్సాహంతో 5000 రూపాయల నగదు బహుమతిగా అందించారు..ప్రశంసా పత్రమూ, మరియు సైదు గంగరాజు మెమెంటో, వెలకట్టలేని పుస్తక సంపదను ఏలూరు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ వారు ముఖ్య అతిధిగా విచ్చేసి బహుకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ “ చదువుతోనే అభివృద్ధి సాధ్యం” అంటూ బాల బాలికలకు చెడు వ్యసనాల గురించి, మొబైల్ ఫోన్ లాభనష్టాల గురించి నేటి సమాజ పరిస్థితులను వివరించి తమ సూచనలను ఆశీర్వాదాలను పిల్లలకు అందచేసారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా.ఘంటసాల వెంకటలక్ష్మి సైదు గంగరాజు వల్లనే కొల్లేరు ప్రాంతానికి కరెంటు, రోడ్ల వసతులు వచ్చాయని, ఇప్పుడు అదే విధంగా మొట్టమొదటిసారిగా కొల్లేరు ప్రాంతానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంకటరావుని తీసుకొచ్చిన ఘనత మరియు ఈరోజు కోల్ లంక గ్రామాలలో అనుభవిస్తున సొసైటీ చెరువుల నిర్మాణం కూడా సైదు గంగరాజుదేనని ఆయన జీవిత చరిత్రలోని కొన్ని అంశాలను డా.ఘంటసాల వెంకటలక్ష్మి గుర్తుచేశారు... ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, కొల్లేరు పెదాలతోపాటు ఇతర జనం కూడా వచి సైదు గంగరాజు గారికి నివాళులు అర్పించారు.





# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కోసిగి.ఆగస్టు 22 (నవభూమి):** మండల కేంద్రమైన కోసిగిలో మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదిన వేడుకలను అభిమానులు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగిలో మెగాస్టార్ చిరంజీవి అభిమానులు, మంత్రాలయం నియోజకవర్గ అధ్యక్షులు రామాంజనేయులు,పూదూరు కృష్ణమూర్తి, పూజారి మల్లయ్య గౌడ్,కమ్మరి వీరేష్,అనుమేష్,యేసేబు, బి బి సి చిన్న, సత్య, రాంబాబు, రమేష్ రామాంజి, తదితరులు శ్రీ రేణుక యల్లమ్మ అవ్వకు ప్రతేక పూజలు నిర్వహించి తదనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు సినీ ఇండస్ట్రీలో చిరంజీవి అంటే ఒక ప్రత్యేక అభిమానం ఉందని స్వయంకృషితో కింది స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి మెగాస్టార్ గా ప్రేక్షకుల మనసుల్లో గుడి కట్టుకున్న మనసున్న మహారాజు మా మెగాస్టార్ చిరంజీవి అన్నారు.పెద్దల పట్ల ప్రేమ ఆప్యాయతలు దివ్యంగుల పట్ల జాలి,దయ చూపిస్తూ సేవా కార్యక్రమాలలో నేను సైతం అంటూ ముందుండే మృదుస్వభావి మెగాస్టార్ అని కొనియాడారు.మధర్ థేరిస్సా ఆశయాలను అమితంగా ప్రేమిస్తూ చిరంజీవి నేత్ర రక్తనిధి లను ఏర్పాటు చేసి ఎందరో చూపులేని అభాగ్యులను చూపు వచ్చేలా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తం అందించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన వ్యక్తి చిరంజీవి అన్నారు.నాలుగు దశాబ్దాలుగా తన సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తూ వారి గుండెల్లో చెరగని ముద్రవేసి ఒక అసాధారణ నటుడిగా ఎదిగి అందరివాడు అయ్యారని స్వయంకృషితో అసాధ్యాన్ని సుసాధ్యం చేసి కొన్ని కోట్ల మందికి స్ఫూర్తి ప్రదాత తెలుగు సినీ పరిశ్రమకు పెద్దదిక్కు గ్యాంగ్ లీడర్ అభిమానుల అన్నయ్య చిరంజీవి అని ఎందరికో ఆదర్శప్రాయుడు గొప్ప మహోన్నతమైన వ్యక్తి జన్మదినం అభిమానులకి పండుగదినమని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో నరసింహ, ఈరన్న, వెంకటేష్, మౌనేష్,వంశీ, సురేష్, శ్రీనివాసులు తయన్న, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కొత్తగొల్లపాలెం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### సీఎం చంద్రబాబు హామీ.. ఎమ్మెల్యే ఏలూరి చొరవ

### సీఎం, ఎమ్మెల్యే ఏలూరికి గ్రామస్తులు కృతజ్ఞతలు



**పర్చూరు, ఆగస్టు 22 (నవభూమి):** కొత్తగొల్లపాలెం ప్రజల ఏళ్లనాటి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సీఎం చంద్రబాబు నాయుడు హామీ, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసింది. కలెక్టర్ జె. వెంకట మురళి డీఎంఎఫ్ నిధులను ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఏప్రిల్‌లో పేదల సేవలో భాగంగా గ్రామాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు, గ్రామంలో నీటి సమస్యపై ఎమ్మెల్యే ఏలూరి వినతికి వెంటనే స్పందించి నిధులు కేటాయించాలని అధికారులను ఆదేశించారు. ఆ నిధులతో పైప్‌లైన్ విస్తరణ, ఇంటింటికీ నీటి సరఫరా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.గ్రామస్థులు ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ "ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సమస్యకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించినందుకు, సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక కృతజ్ఞతలు" గ్రామస్తులు తెలిపారు.

# క్రీడా పోటీలతో మానసిక ఉల్లాసం

### విద్యార్థులు మంచి క్రీడాకారులుగా రాణించాలి

### బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన విబిఆర్



**నెల్లూరు,ఆగస్టు 22,(నవభూమి):** మానసికోలాసానికి క్రీడలు దోహదపడతాయని, మంచి క్రీడాకారులు రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి అన్నారు.శుక్రవారం నగరంలోని స్థానిక ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ నేతృత్వంలో యోనెక్స్-సన్ రైస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలను విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడాకారులుగా రాణించాలన్నారు.విజేతలుగా నిలిచిన యువకులకు భవిష్యత్తులో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ యోనెక్స్ సన్ రైస్ సంస్థ సహకారంతో సబ్ జూనియర్ అండర్ 15 బాలురు బాలికలకు బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులుగా రాణించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయని ముక్కాల తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేలో వేగం పెంచండి: కలెక్టర్

### త్వరగా హక్కు పత్రాలు అందజేయాలి

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల – నవభూమి :** జిల్లాలో స్వామిత్వ సర్వేపై కలెక్టర్ జె. వెంకట మురళి శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో డ్రోన్ సర్వే పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన గ్రామాల్లో హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. సర్వేలో తలెత్తే వివాదాలు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, తద్వారా వారు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందవచ్చని కలెక్టర్ వివరించారు. పంచాయతీలకు సొంత ఆదాయాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్, బాపట్ల ఆర్డీవో గ్లోరియ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, డీపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాధాస్ గీతం హైస్కూల్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు

**మేదరమెట్ల, ఆగస్ట్ 22 (నవభూమి)** మేదరమెట్లలోని రాధాస్ గీతం హైస్కూల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో మేదరమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్సై మహమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించారు.సదస్సులో మాట్లాడిన ఎస్సై మహమ్మద్ రఫీ, యువతలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న నేపథ్యంలో వాటి వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ ఎలా చెడు మార్గం వైపు నడిపిస్తాయో స్పష్టంగా తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, సహాయం అవసరమైతే 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచారం అందించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాధా కృష్ణ కుమారి, డైరెక్టర్ డా. అన్వర్, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



### పరిశ్రమల స్థాపనకు

# పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

- ◆ పరిశ్రమలు ఏర్పాటు చేసేలా అధికారులు మంచి వాతావరణం కలగజేయాలి
- ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్





**అనంతపురం, ఆగస్టు 22 నవభూమి:** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో 61వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్ట్రిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చే పారిశ్రామికవేత్తలను అన్ని రకాలుగా అన్ని శాఖల వారు ప్రోత్సహించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా మంచి వాతావరణం కలగజేయాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టము చేసేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 2020 – 23 పాలసీలో 2 యూనిట్లకుగాను 2 లక్షల 60 వేల 716 రూపాయల సబ్సిడీ మంజూరుకు ఆమోదం తెలిపారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. స్టాండప్ ఇండియా పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభమైన సందర్భంగా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డిని అభినందిస్తూ, కొత్త టెక్నాలజీతో యువతకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, డిటిసి వీర్రాజు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగకుమార్, జిల్లా పరిశ్రమల శాఖ ఎడి రాజశేఖర్ రెడ్డి, డిఎస్డిఓ ప్రతాప్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రతినిధి రమేష్, ఫ్యాఫ్సియ ప్రతినిధి నాగరాజు, కెనరా బ్యాంకు ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిక్కీ ప్రతినిధి చిన్న వెంకటేష్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు వృత్తి బాధ్యతాయుతమైనది

- ◆ సమ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అపూర్వం: మంత్రి సత్య కుమార్ యాదవ్






**అనంతపురము, ఆగస్ట్ 22: నవభూమి:** "జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనీ, సమాజంలో అవినీతి, సామాజిక రుగ్మతలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల కీలక బాధ్యత" అని, జర్నలిస్టు వృత్తి బాధ్యతాయుతమైనది... సమ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అపూర్వమని ఆం.ప్ర రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(జాప్) ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి అనంతపురం జిల్లా జాప్ జర్నలిస్టుల మహాసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డా. సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, "జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలి. సమాజంలో అవినీతి, సామాజిక రుగ్మతలను వెలుగులోకి తీసుకురావడం జర్నలిస్టుల కీలక బాధ్యత" అని పేర్కొన్నారు.తాను జర్నలిస్టు కావాలనే కోరికతో సమాజ సేవ పట్ల ఆసక్తి కలిగి ఉన్నానని, జర్నలిస్టులపై గౌరవం ఉందని మంత్రి తెలిపారు. "ఇది బాధ్యతతో కూడిన వృత్తి. జర్నలిస్టుగా సమాజంలోని అన్ని రంగాలపై అవగాహన కలిగి ఉండాలి" అని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నదని వెల్లడించారు. జర్నలిస్టులు అవసరాలపై పలు అంశాలపై ప్రభుత్వం రాయితీలు అందిస్తుందని తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ను జర్నలిస్టు, వారి కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల వరకూ కార్పొరేట్ వైద్యం డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా అందుబాటులో తెచ్చామని అన్నారు. కరోనా కాలంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వారా ఇచ్చారని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కొరకు పలు కార్యక్రమాలు అమలవుతున్నాయని మంత్రి తెలిపారు.డా.ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ హాస్పిటల్స్‌లో వైద్యం సమస్యలపై స్పందిస్తూ, ఏవైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పలు జిల్లాల్లో క్యాథ్ ల్యాబ్‌లు, కర్నూలులో క్యాన్సర్ హాస్పిటల్ పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అక్రిడిటేషన్లకు సంబంధించి, ప్రభుత్వం నూతన జీవో 84 విడుదల చేసిందని, త్వరలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు లేని జర్నలిస్టులకు స్థలాలు, ఇంటి నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు.సోషల్ మీడియా వాడకంపై, సంచలనాల కోసం కాకుండా సమాజానికి మేలు చేసే అంశాలను ప్రచారం చేయాలని సూచించారు.గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రజల గొంతుగా నిలిచిన జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం చూశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం స్పందించే పాలనను అందించేందుకు పని చేస్తోందని తెలిపారు. "ప్రతి రోజు ఉదయం తన శాఖపై వచ్చిన ప్రతికూల వార్తలు చదివి వాటి వాస్తవాలు తెలుసుకునీ, ప్రాధాన్యత మేరకు రీజాయిండర్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జాప్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభమై, అనేక అంశాలపై చర్చలు జరిగాయి. జాప్ సంఘం నుంచి అందిన వినతులను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

### భూగర్భ జల మరింత పెరిగేలా

# అధికారులు చర్యలు తీసుకోవాలి



**బాపట్ల – నవభూమి :** భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరులు, భూగర్భ జలశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. కోస్తా జిల్లాలోనూ భూగర్భ జలమట్టం తగ్గుముఖం పట్టడం పర్యావరణానికి మంచిది కాదని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం కృష్ణానది నుంచి కాల్వలన్నింటిలో నీరు విస్తృతంగా ప్రవహిస్తున్నందున చెరువులను పూర్తిగా నింపాలన్నారు. ఏడాదిలోగా చెరువులు, పంట కాల్వల కట్టలు బలోపేతం చేయాలన్నారు. అలాగే పూడికతీత పనులు వేగంగా చేయాలన్నారు. పంట కాల్వలపై చెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని కొండల అంచుల వద్ద ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు విస్తృతంగా నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రానైట్ క్వారీలు, మట్టి, కంకర తవ్వకాల ప్రభావంతో పర్యావరణం సమతుల్యత కోల్పోయి భూగర్భ జలాలు అడుగంటుతున్నాయన్నారు. వాటిని పెంచడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పర్చూరు, చీరాల నియోజకవర్గంలోని మండలాలలో పంట కాల్వల మధ్యలో బోర్లు వేసి భూగర్భ జలాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన కొల్లూరు మండలంలోనూ భూగర్భ జలమట్టం తగ్గడంపై ఆరా తీశారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలమట్టం తగ్గుతుందని ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వాటిని అరికడుతూనే భూగర్భ జలాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బాపట్ల పట్టణం తాగునీటి చెరువు కట్ట బలోపేతం, పూడికతీత పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకు రూ.ఎనిమిది కోట్ల నిధులతో తయారుచేసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి తక్షణమే పంపాలన్నారు.ఈ సమావేశంలో జల వనరులశాఖ ఎస్ఈ అబూతలీమ్, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డ్వామా పిడి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత



**మాడుగుల ఆగస్టు 23 నవభూమి:** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో శుక్రవారం వెలుగు ఏ పి ఎం రమా కుమారి ఆధ్వర్యం లో గ్రామానికి చెందిన నిరుపేద మహిళ కు 60 వేల రూపాయలతో ఉచితంగా ఎగ్ కార్ట్ లను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని సదరు మహిళ కు సూచించారు.ఈ కార్యక్రమం లో మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు , మండల టీడీపీ అధ్యక్షులు నందారపు సన్యాసి నాయుడు , టీడీపీ మండల కార్యదర్శి పుప్పాల రమేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నారాయణ , కార్యదర్శి బాబు , లెక్కల కాశి బాబు , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి కన్నాలు వేస్తున్న దొంగ అరెస్టు.. రూ.7 లక్షల ఆస్తి స్వాధీనం: సిఐ వెంకట్రావు



**బల్లికురవ, ఆగస్టు 22 (నవభూమి):** బాపట్ల జిల్లా బల్లికురవ మండలం రామాంజనేయపురం గ్రామంలో జరిగిన దొంగతనానికి సంబంధించి పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ నెల 5వ తేదీన ఆ గ్రామంలో దొంగతనం జరగగా, కేసు దర్యాప్తు చేసిన పోలీసులు శుక్రవారం నిందితుడిని పట్టుకున్నారు.ఈ సందర్భంగా సీఐ వెంకట్రావు మీడియాతో మాట్లాడుతూ, కృష్ణా జిల్లాకు చెందిన రవికుమార్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 32 గ్రాముల బంగారం, 30 తులాల వెండి, రెండు మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.7 లక్షలు ఉంటుందని తెలిపారు.సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగుతుందని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకట్రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు


### అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష



**బాపట్ల – నవభూమి :** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం ఎంవిరాజుపాలెంలోని ఒక నిరు పేద కుటుంబం కు 10 కేజీలు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష,బహదూర్ బాష, షేక్ ఇబ్రహీం, షేక్ జిలాని, షేక్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు

# బాబామియా మసీదును సందర్శించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి


### మసీదు అభివృద్ధిపై మత పెద్దలతో చర్చించిన విబిఆర్



**నెల్లూరు,ఆగస్టు 22,(నవభూమి)** నెల్లూరు నగరంలోని నవాబుపేట ప్రాంతంలో ఉన్న బాబా మియా మసీదును వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మసీదు కమిటీ సభ్యులతో సమావేశమై వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నేతృత్వంలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను కేటాయించేలా చూస్తామని వేమిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, నిర్వాహకులు,తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రతిభవంతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటాం

**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లాలో ఎస్సీ ఎస్టీ ప్రతిభవంతుల సమస్యలు పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. విన్న ప్రతిభావంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడిఓలు,మున్సిపల్ కమిషనర్ల దగ్గర అప్పీల్ చేసుకోవచ్చున్నారు.విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరావు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in

## ఘనంగా మానవతా ఆవిర్భావ దినోత్సవం



**దెందులూరు ఆగస్టు 22 నవభూమి:** మానవతా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేగివాడ గ్రామంలో జడ్పీహెచ్ స్కూల్ నేక్కలపూడి రామచంద్ర రావు గారి ఆర్థిక సహాయంతో ఐదు సీలింగ్ ఫ్యాన్లు, కోరుకొండ సురేష్ గుప్తా సహా అధిక సహాయంతో ఒక సీలింగ్ ఫ్యాన్ మొత్తం ఆర్ సీలింగ్ ఫ్యాన్లు హైస్కూల్ కి ఇవ్వడం జరిగింది. అలాగే తాళ్ల గోకవరం నుంచి నడిచి వచ్చే విద్యార్థినులకు రెండు సైకిళ్ళు వేగువాడ జల్లిపల్లి గుప్తా ఆర్థిక సహాయంతో రెండు సైకిళ్లను విద్యార్థులకు అందించడం జరిగింది. మానవతా సంస్థ ఆవిర్భవించి 21 సంవత్సరాలు ఆయన సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రభావతి సూర్యచంద్రరావుచే, నక్కలపూడి రామచంద్ర రావు , జల్లిపల్లి గుప్తా , హెడ్మాస్టర్‌చే శాంతి ర్యాలీ జండా వూపి ప్రారంభించి హైస్కూల్ విద్యార్థులు, మానవతా ప్రతినిదులు, గ్రామ పెద్దలతో ,హై స్కూల్ నుంచి వేగివాడ, చక్రాయగూడెం మెయిన్ రోడ్డు సెంటర్లో మానవతా శాంతి ర్యాలీ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు మానవహారంతో ప్రపంచశాంతి వర్ధిల్లాలి అనే నినాదంతో శాంతి ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవత గౌరవ డైరెక్టర్ మరి సుధాకర్ కుమారుడు హరికృష్ణ (న్యూజిలాండ్) పాల్గొని ప్రతి సంవత్సరం ప్రతిభావంతులైన టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఫస్ట్ ,సెకండ్ వచ్చిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులుగా 50 వేల రూపాయలు ఆగస్టు 15 న అందిస్తానని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో చైర్మన్ గంగాధర్ ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు శివ, బాబి, రంగమ్మ , డైరెక్టర్లు కోల శ్రీనివాసరావు, నల్లూరి కాంతారావు, అత్యం వెంకటేశ్వరావు, మోటేపల్లి శ్రీను , సుధీర్, ఎస్ఎంసి చైర్మన్, విలేజ్ కన్వీనర్లు కొనకళ్ళకృష్ణారావు .నాగరాజు వేగివాడ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల – నవభూమి :** బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయ రంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది మరియు ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద ప్రభావితం తగ్గేవరకు అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీవో మాధవి



**అమలాపురం. ఆగస్టు22 (నవభూమప్రతినిధి):** వరద ప్రభావం తగ్గేవరకు అధికారులఅప్రమత్తంగా ఉండాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్ఓ కొత్త మాధవి అధికారులు ఆదేశించారు శుక్రవారం స్థానిక మండల పరిధిలోని పల్లిపాలె బోడసకుర్రు గ్రామాలలోని వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో ఆమె పర్యటించి వరద తాజా పరిస్థితులపై స్థానిక అధికారులతో రెవిన్యూ విద్యుత్ వైద్య ఆరోగ్యశాఖ ఫిషరీస్ ఐ సి డి ఎస్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు వరద తీవ్రతరమైతే సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధం కావాలని గోదావరి వరద ప్రభావం తరిగే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని లోతట్టు గ్రామ ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాలలో సీజనల్ వ్యాధులు నియంత్రణ ఫీవర్ సర్వే ము మ్మరంగా సాగుతుందన్నారు నదిలో ప్రయాణించడం వరద నీటిలో ఈతకు వెళ్ళటం చేపలు పట్టడం స్నానాలకు వెళ్ళటం లాంటివి చేయరాదన్నారు కాలవలు దాటే ప్రయత్నం చేయరాదని ముంపు ప్రాంతవాసులు రక్షిత మంచినీటి సరఫరా లో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ఇప్పటికే మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు ఆయా నివాస ప్రాంతాల రేషన్ దుకాణాలలో సిద్ధంగా ఉంచామన్నారు అనంతరం పల్లిపాలెంలో రేషన్ డిపోను సందర్శించి నిల్వలను పరిశీలించారు ప్రజలకు ఎవరికి ఎలాంటి సహాయం కావాలన్నా స్థానిక అధికారులు దృష్టికి తీసుకువస్తే సత్వరమే స్పందించడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహారావు అదనపు డిఎం మండే హెచ్ ఓ సి హెచ్ వి భరత్ లక్ష్మి వైద్యులు డాక్టర్ స్పందన స్థానిక అధికారులు ప్రజాప్రతితులు పాల్గొన్నారు



# ప్రారంభ దశలో క్యాన్సర్ నివారణ సాధ్యం

◆ డియంహెచ్ఓ డాఈ బి దేవి ◆ క్యాన్సర్ నివారణపై వైద్యాధికారులకు డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమం




**అనంతపురం ఆగస్టు 22 నవభూమి:**కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని అనంతపురం మెడికల్ కళాశాల, సామాజిక ఆరోగ్య కేంద్రం, కళ్యాణదుర్గం మరియు ప్రాంతీయ ఆసుపత్రి గుంతకల్ నందు వైద్యాధికారులకు క్యాన్సర్ వ్యాధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పై పూర్తి అవగాహన వచ్చేలా నోరు, రొమ్ము గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా స్పెషలిస్ట్ డాక్టర్లచే అవగాహన కార్యక్రమం నిర్వహించడమైనదని ఇందులో గైనకాలజీ, ఇఎన్ టి వైద్యులు రాజేష్, సర్జరీ స్పెషలిస్ట్ వైద్యులు అలాగే సెకండరీ హెల్త్ నుంచి దంత వైద్యులు శివకుమార్, స్త్రీ వ్యాధి నిపుణులు చంద్రకళ శిక్షణ ఇవ్వడం జరిగిందని అలాగే మెడికల్ కళాశాల నందు వివిధ రకాలైన క్యాన్సర్లపై పిపిటి ద్వారా ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ గీత , సత్యసాయి నోడల్ ఆఫీసర్ యశోద లక్ష్మి, అలాగే పిజి స్టూడెంట్స్ కస్తూరి, జయ గౌరీ మరియు ఇన్ సర్వీస్ పిజి స్టూడెంట్ డాక్టర్ రాజేంద్ర , డిస్టిక్ టి ఓ టి డాక్టర్లు పరమేష్, ప్రవీణ్ , రఘునందన్ , ఇందిరా ప్రియదర్శిని అందరూ పి పి టి ద్వారా అవగాహన కల్పించారు .శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయి సర్వేలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటికి వెళ్ళి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానితులను ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆంకాలజీ ఓపినంబర్ 222 విభాగానికి రిఫరల్ సర్వీస్ ద్వారా పంపి తదుపరి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు నేటి సమాజంలో, క్యాన్సర్ వ్యాప్తి ఆందోళనకర రీతిలో ఉందని ప్రాథమికంగా వెల్లడైంది. ఎక్కువమంది వ్యాధి బారినపడినా వివరాలు చెప్పేందుకు చాలామంది ఆసక్తి చూపించట్లేదని గుర్తించారు. ఈసారి ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించి 18 సంవత్సరములు నిండిన ప్రతి మహిళకు పక్కాగా సర్వేచేసి ప్రారంభ దశలోనే క్యాన్సర్ వ్యాధిగ్రస్థులను గుర్తించే విధంగా వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళికతో ముందుకు వెళ్లనుందని ఇప్పటికే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి అనంతపురం సర్వజన వైద్యశాల క్యాన్సర్ విభాగంలో చికిత్స అందించనున్నారు. తదుపరి విడతలో సిబ్బందికి శిక్షణ ఇచ్చి పక్కాగా క్యాన్సర్ బాధితులను గుర్తించి వారికి మెరుగైన చికిత్స అందించనున్నారు. క్యాన్సర్ బారిన పడిన వారిని ప్రాథమిక దశలోనే గుర్తించి మెరుగైన చికిత్స



అందించేందుకు ఎన్ సి డి 4.0 సర్వే ద్వారా వైద్యులు మరియు సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు డీఎం హెచ్ డాక్టర్ ఈ.బీ. దేవి తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్ సోనియా మరియు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ సెకండరీ హెల్త్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ , ఎన్ సి డి ఆర్ బీ ఎస్ కె జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి నారాయణస్వామి, డా. రాజేంద్ర ప్రసాద్, డిపార్ట్మెంట్. డెమో త్యాగరాజు,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో ఎన్ సి డి సిబ్బంది ప్రేమ్, శ్రీరామ్ కిషోర్ మౌనిక శశికళ, సిహెచ్ఓ సుధీర్ కుమార్ పాల్గొన్నారు

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**బాపట్ల – నవభూమి :** వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణానికి చెందిన అంతర్రాష్ట్ర ముద్దాయి కత్తి రవి కుమార్ ను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బల్లికురవ ఎస్సై వై.నాగరాజు గొర్రెపాడు ఎక్స్ రోడ్ లో అరెస్ట్ చేశారు. సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు బల్లికురవ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్ట్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈనెల 05 తారీకు రాత్రి బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాంజనేయపురం గ్రామంలోని ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు 32 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు దొంగిలించినారని పిర్యాదు రావడంతో తక్షణం బల్లికురవ ఎస్సై కేసు నమోదు చేశారు. బల్లికురవ మండలం రామంజనేయపురం గ్రామం లో జరిగిన దొంగతనంను ప్రతిష్టాత్మకంగా తీసుకొని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు సూచనలతో సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు స్వీయ పర్యవేక్షణలో బల్లికురవ ఎస్ఐ వై.నాగరాజు, సంతమాగులూరు ఎస్సై ఏమ్.పట్టాభిరామయ్య వారి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముద్దాయిని చాకచక్యంగా శుక్రవారం ఉదయం 10.30 గంటలకు బల్లికురవ బల్లికురవలోని గొర్రెపాడు ఎక్స్ రోడ్ లో అరెస్ట్ చేశారు. ముద్దాయి కత్తి రవి కుమార్ తండ్రి నాగేశ్వరరావు, 31 సంవత్సరాలు, నర్సరావుపేట టౌన్, పల్నాడు జిల్లా. ముద్దాయి తల్లిదండ్రులు అతని చిన్నతనంలోనే చనిపోగా, 18 సంవత్సరాల వయస్సు నుండి దుర్వేశనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. దొంగతం కేసులలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా బెయిల్ పై వచ్చి మరల దొంగతనాలు చేస్తున్నాడు. ఈ సంవత్సరం మార్చి నెలలో జైలు నుండి బయటకు వచ్చి వెస్ట్ గోదావరి జిల్లా పెదపాడు ఏరియాలో దొంగతనాలు చేయగా పెదపాడు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ నెల ఒకటి తేదిన బెయిల్ పై జైలు నుండి బయటకు వచ్చి ఈ నెల లో 04 న నాదెండ్ల లో, 05 న బల్లికురవ లో 15న రాజానగరం, 17న కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ల పరిధిలో



దొంగతనాలకు పాల్పడ్డారు. బాపట్ల జిల్లా బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో 32 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు దొంగిలించిన కేసు, పల్నాడు జిల్లా నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 30 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసు, పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగిలించిన కేసు, తూర్పుగోదావరి జిల్లా రాజా నగరం పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిల్ దొంగిలించిన కేసు, కర్నూలు జిల్లా తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 200 గ్రాముల వెండి వస్తువులు దొంగిలించిన కేసు లను చేధించడం జరిగింది. పై కేసులలో ముద్దాయి నుండి 13 లక్షల విలువ గల బంగారు, వెండి వస్తువుల, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముద్దాయిని అరెస్ట్ చేసి దొంగిలించబడిన సొత్తును స్వాధీన పరచుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు, సంతమాగులూరు ఎస్ఐ పట్టాభిరామయ్య, వారి సిబ్బందిని బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు అభినందించారు.

## విస్తృతంగా పలు వార్డులు పర్యటించిన మున్సిపల్ కమిషనర్



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల లో శుక్రవారం ఉదయం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పట్టణ పారిశుద్ధ్యం విషయమై విజయలక్ష్మి పురం,చెంగల్రాయుడు తోట,రాజీవ్ గాంధీ కాలనీలలో క్షేత్రస్థాయిలో నేరుగా పరిశీలించారు. రోడ్ల మార్జిన్ ల లో ఎక్కువగా బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ ,చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పారిశుధ్యం మెరుగుదల విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలకు వెనుకడేది లేదన్నారు. సచివాలయ కార్యదర్శులు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో వార్డుల లో పర్యటించి పారిశుధ్యం, త్రాగునీరు,వీధి దీపాలు ఇతర పురపాలక సంఘం అందించే సేవలను గురించి ఎక్కడైనా అంతరాయం ఉన్న ఎడల యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం మూర్తి రక్షణ నగర్ లోని త్రాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుత నీటిమట్టం 17 అడుగులుగా ఉందని త్రాగునీటి సరఫరాకు రాబోయే రోజుల్లో ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీరింగ్ సిబ్బంది కమిషనర్ కి తెలిపారు. పట్టణ త్రాగునీటి ఫిల్టరేషన్ ప్లాంట్ ను మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి తనిఖీ చేశారు. ప్లాంట్ లోని మోటార్ల పనితీరు ఇతర వివరాలను ఇంజనీరింగ్ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ కు వివరించారు. మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,ప్లాంటు లో నీటి పరీక్షలను తప్పక నిర్వహించాలన్నారు, మోటార్ల పనితీరు పై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 9 వ వార్డు చిల్లర గొల్లపాలెం వద్ద ఏర్పడిన త్రాగునీటి పైపులైను లేకేజీని పరిశీలించిన



ఆయన వెంటనే సరి చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ చెరువు లోని మురుగునీటి ని మోటార్ల ద్వారా బయటకు తరలింపు చేసే విధానాన్ని పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా నీటి తరలింపును పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ అధికారుతో అన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,సి. హెచ్. కరుణా, పురపాలక సంఘ సిబ్బందికి పాల్గొన్నారు.



## ఎరువులు, పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయి



**బాపట్ల – నవభూమి :** ఎరువులు, పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుంచి కలెక్టర్ వెంకట మురళి హాజరయ్యారు. తదుపరి జిల్లాలోని అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రుతుపవనాలు ముందుగా రావడం, విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి, సిఎస్ లకు కలెక్టర్ వెంకట మురళి వివరించారు. జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందన్నారు. ప్రతి ఏటా ఆగస్టులో చేపట్టే పంటల సాగు కంటే అదనంగా 22 వేల 898 హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాల్లో సైతం పంటల సాగు మొదలయ్యిందని వివరించారు. 577 మెట్రిక్ టన్నుల ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని ఆర్ఎస్కె లలో ఉంచామన్నారు. ఐ ఎఫ్ ఎం ఎస్ లో నమోదు చేయకపోయినప్పటికీ రైతుల అవసరార్థం ముందుగానే విత్తనాలు, ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. క్షేత్ర స్థాయిలోనూ పరిశీలన చేశామన్నారు. ప్రైవేట్ దుకాణాలలోనూ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారుల ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైనన్ని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తాసిల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ లను కమిటీగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ గ్రామాలలో పర్యటిస్తుందన్నారు. అక్రమ నిల్వలు, అక్రమ వ్యాపారాలపై పరిశీలన చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశవర్కర్ ఉద్యోగం ఎంపీటీసీకి రాజీనామా


**అమలాపురం .ఆగస్టు22(నవభూమిప్రతినిధి )**పెదపట్నం గ్రామం నుంచి జనసేన తరపున ఎంపీటీసీగా గెలిసిన పద్మావతి ఆశా వర్కర్ గా . ఎంపికయ్యారు దీనితో ఆమె తన పదవికి ఈనెల 21వ తేదీన3 రాజీనామా చేశారు. ఆ రాజీనామాను ఆమోదిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ. వివిఎస్ లక్ష్మణ్ రావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు ఆమె స్వయంగా హాజరై రాజీనామా సమర్పించారని చెప్పారు తాను స్వయంగా వైద్య ఆరోగ్య శాఖలో ఆశా కార్యకర్తగా. ఎంపిక అయ్యాయని ఆశా కార్యకర్తగా విధులు నిర్వహించాలని నిర్ణయించుకున్నానని తెలపడంతో ఆమె రాజీనామాను ఆమోదించామని . అన్నారు

## అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు కేపిఐసిలో నిక్షిప్తం చేయాలి



**బాపట్ల – నవభూమి :** అభివృద్ధి లక్ష్యాలు, సాధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు కే పి ఐ సి లో నిక్షిప్తం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం సూచించిన అంశాలలో అభివృద్ధి సాధనకు అధికారులు కృషి చేయాలన్నారు. మండలాల వారీగా సంబంధిత శాఖల అధికారులు సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విపత్తుల నిర్వహణ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు వైద్య ఆరోగ్య శాఖల వివరాలు సంబంధిత వెబ్ సైట్ లో నిక్షిప్తం కాకపోవడంపై ఆరా తీశారు. సాంకేతిక సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా కలెక్టరేట్ ఆవరణమంతా ఒక వెయ్యి మొక్కలు నాటాలని కలెక్టర్ తెలిపారు. అటవీ శాఖ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో మొక్కలు నాటాలని సూచించారు. ప్రధానంగా మామిడి, సపోటా, నేరేడు, పనస, సీమచింతకాయలు, చింతకాయ, జామ, సీతాఫలం, కొబ్బరి, ఉసిరి, తాటి, ఈత మొక్కలు నాటాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు నాటే కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేమ్ రాజు, డిపిఓ ప్రభాకర్ రావు, డ్వామా పిడి జయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు కడియం మురళి కన్నుమూత



**బాపట్ల – నవభూమి :** చీరాల సాక్షి పత్రిక ఇంచార్జి, సీనియర్ జర్నలిస్టు కడియం మురళి శుక్రవారం తెల్లవారుజామున గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. జర్నలిస్టు వర్గాల్లో విశేష గుర్తింపు సంపాదించుకున్న ఆయన ఆకస్మిక మరణం పత్రికారంగానికి తీరని లోటు కలిగించింది. మురళి మృతి వార్త తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ , పట్టణంలోని హరిప్రసాద్ నగర్‌లోని వారి స్వగృహానికి చేరుకుని పార్థివదేహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లప్పుడూ మురళి కుటుంబం పక్కన నిలిచి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సీనియర్ జర్నలిస్టుగా పేరుపొంది పత్రికా రంగంలో అనేక సేవలు అందించిన మురళి అకాల మరణం మీడియా రంగానికి తీరని లోటన్నారు.